ఆధ్యాత్మిక నిర్మాణం.. పరిరక్షణకు ప్రాధాన్యం

ఒడిశాలోని వాస్తు కళా మహోద్భు తమేగాక యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమే కోణార్క్ సూర్య దేవాలయం. భారీ రథం రూపంలో విశిష్ట నిర్మాణ శైలికి ప్రసిద్ధి చెందింది. ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా అధునాతన ఇంజినీరింగ్ కళాత్మక నైపుణ్యాలకు ఈ ఆలయం ప్రతీక. దీని ప్రస్తుత పరిస్థితి, ఎదుర్కొంటున్న సవాళ్లు, భౌగోళిక ప్రాశస్త్యాన్ని తెలుసుకుందాం.

కోణార్క్ సూర్య దేవాలయం

- సూర్య భగవానుడు మూలవిరాట్‌గా 13వ శతాబ్దంలో సునిశిత నైపుణ్యంతో చెక్కిన శిల్పాలతో ఈ ఆలయం నిర్మితమై ఉంది.
- కోణార్క్ సూర్య దేవాలయం ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది.
- యునెస్కో, భారత పురావస్తు అధ్యయన సంస్థ మార్గదర్శకాల మేరకు వారసత్వ మండలాలు గుర్తించారు. ఆ ప్రదేశానికి సంబంధించి రక్షిత, నిషేధిత, నియంత్రిత ప్రాంతాలను ఇవి నిర్వచిస్తాయి.
- ఆలయ శిథిలాల పరిశీలన ఆధారంగా పరిస్థితులపై అంచనా, మ్యాపింగ్ చేశారు.
- నిర్మాణం మరింత క్షీణించకుండా పరిరక్షించే ప్రతిపాదనల ప్రాతిపదికన సమస్యలు గుర్తించారు.
- ఈ ఆలయంలో ప్రస్తుతం మనుగడలోగల ఏకైక నిర్మాణం 'జగమోహన'.
- ఆలయ సముదాయంపై 'ఇంటర్వెన్షన్ మ్యాపింగ్' పద్ధతి ఆధారంగా ఇక్కడి నిర్మాణాలు మరింత శిథిలం కాకుండా చేపట్టాల్సిన రక్షణ, పరిరక్షణ చర్యలపై ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.
- ఒడిశా తీరప్రాంత జిల్లాల్లో పూరి ఒకటి కాగా మహానది మైదాన ప్రాంత పరిణామాన్ని బట్టి పాక్షికంగా ఆ నది పరిధిలోని ఈ ప్రాంత చారిత్రక వైభవం 9వ శతాబ్దం నుంచే ప్రసిద్ధికెక్కింది.
- ఇతిహాసిక ఆధ్యాత్మిక అంశాలపై ఆధారపడిన దీని ప్రాదేశిక స్థానం ఐదు కిలోమీటర్ల తీర ప్రాంతం సహా 3,479 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది.
- ఈ నగరం బంగాళాఖాతం తీరాన 19.8134 ఉత్తర అక్షాంశం, 85.8315 తూర్పు రేఖాంశాల మధ్య ఉంటుంది.
- ఈ నగరం 12-13 శతాబ్దాల మధ్య నిర్మితమైంది. దీన్ని పంచరాత్ర ద్రావిడ నగర శైలికి విశిష్ట ఉదాహరణగా పరిగణిస్తారు.
- 'కోణార్క్' అంటే సూర్య భగవానుడి పేరిట దీనికి ఆ పేరు వచ్చింది.
- గంగా శాసనాల్లో ఈ ప్రదేశం 'కోణకోన'గా పేర్కొని ఉంది. కోణ అంటే ఆగ్నేయం నుంచి వచ్చినవాడని అర్థం.
- భూమికి అగ్నికోణన 'అర్కుడు' అనే రాక్షసుడిని సూర్య భగవానుడు అంతమొందించాడు. కాబట్టి ఈ ప్రదేశం కోణార్క్ గా ప్రసిద్ధికెక్కింది.
- ఒడిశాలోని లింగరాజ, జగన్నాథ ఆలయం వంటి ప్రధాన దేవాలయాల్లో సూర్య భగవానుడు అగ్నికోణ లేదా ఆగ్నేయ దిశన పూజలు అందుకుంటాడు.

సర్వేమ్యాప్

- ఏఎస్ఐ 1906 ఇసుక దుమారాన్ని, సముద్రపు ఉప్పు గాలుల రాపిడి చర్య ప్రభావాల తగ్గింపు, నియంత్రణ కోసం సముద్రం దిశగా భారీ స్థాయిలో సరుగుడు, పోక తోటల పెంపకం, 1984 బలుఖండ్ కోణార్క్ వన్యప్రాణి అభయారణ్యం ఏర్పాటు మొదలైనవి.

భూగర్భశాస్త్ర అంశాలు

- భూగర్భశాస్త్ర పరంగా పూరి జిల్లాలోని ఉత్తర మారుమూల ఓ చిన్న భాగంలో ఆర్కియన్ యుగపు 'ఖోండలైట్ గ్నీస్' (ఒక రకమైన కట్టుడు రాయి) ప్రాంతం. మిగిలిన భాగం మంచు యుగం నుంచి నేటిదాకా ఉన్న చతుర్థక మిశ్రమ అవక్షేపాల మందపాటి గుట్టలతో నిండి ఉంటుంది.
- ఆలయ నిర్మాణ సాంకేతికతలను, ప్రస్తుత పరిరక్షణ కార్యకలాపాల్లో సవాళ్లను అర్థం చేసుకోవడంలో కోణార్క్ భౌగోళిక నేపథ్యం కీలక పాత్ర పోషిస్తుంది.
- మహానది మైదాన ప్రాంతం నుంచి శతాబ్దాల పాటు ఏర్పడిన ఒండ్రు నిక్షేపాల ద్వారా ఈ ప్రాంతం రూపుదిద్దుకుంది.
- ఇక్కడ వివిధ రకాల రాళ్ల లభ్యత నిర్మాణ రీతులను ప్రభావితం చేసింది.
- **ఖోండలైట్:** ఇది ఎంతో మన్నికైనది కావడం వల్ల స్వరూప నిర్మాణం కోసం వినియోగిస్తారు.
- **లేటరైట్:** తవ్వకపు సౌలభ్యం కారణంగా దీన్ని ప్రాథమికంగా పునాదుల కోసం ఉపయోగిస్తారు.
- **క్లోరైట్:** దీంతో సులువుగా పని చేయవచ్చు. కాబట్టి సునిశిత చెక్కడపు పనుల కోసం వాడుతుంటారు.
- నదీ ప్రవాహాల్లో కాలానుగుణ మార్పులు, అవక్షేపాల నిక్షేపణ వంటివి ప్రాదేశిక స్థిరత్వాన్ని ప్రభావితం చేశాయన్నది భౌగోళిక అధ్యయనాలు తేల్చిన అంశం.
- తీరానికి సమీపాన ఉన్నందున ఎగసిపడే అలలు, తుఫానుల వంటి వాటితో ఆలయం కోతకు గురవుతుంది.

నదీ వ్యవస్థ

- పూరీ ప్రాంత స్థల స్వరూపం ప్రధానంగా తీర ప్రాంత ఇసుక, ఒండ్రు మట్టితో కూడిన ఎత్తుపల్లాల మైదానంలా ఉంటుంది.
- ఈ జిల్లా మహానది పరీవాహక ప్రాంతంలో ఉండగా ఈ నది ప్రధానంగా దయ, దేవి, కుశభద్ర, భార్గవి, ప్రాచీ నదుల సంగమం.
- ఈ నదులన్నీ దక్షిణ, ఆగ్నేయ, నైరుతి దిశల నుంచి కలుస్తాయి.
- ఇవి నేడు పాతబడే దశకు చేరి అనేక పాయలుగా చీలుతూ బంగాళాఖాతం లేదా దాన్నుంచి విడివడి రూపొందిన చిలుకా సరస్సులోకి ప్రవహిస్తుంటాయి.

వివిధ రాళ్ల మూలాలు

- ఆలయ నిర్మాణారంభ దశలో దాని శాశ్వతత్వానికి భరోసా లక్ష్యంగా రాతిని ఉపయోగించారు.
- ఇక నిర్మాణంలో 'స్థాపక' (వాస్తుశిల్పి పూజారి), స్థపతి (స్వరూప వాస్తుశిల్పి, సూత్రగ్రాహిన్ (సర్వేయర్), తక్షక (శిల్పి), వర్ధకిన్ (బిల్డర్‌ప్లాస్టర్ పెయింటర్) వంటి అనేక రకాల నిపుణుల సహకారం అవసరం.
- రాళ్ల తవ్వకం, ఇతర నిర్మాణ సామగ్రి ఎంపిక సేకరణ, స్థల నిర్ణయం, పునాది వేయడం, ప్రణాళిక ప్రకారం నిర్మాణం, రాతి దిమ్మెల నిర్మాణం, వెలుపలి గోడలను సుందర శిల్పాలతో అలంకరించడం వంటి అనేక ప్రక్రియలు కూడా ఉంటాయి.
- ఆలయ నిర్మాణంలో శిల్పశాస్త్ర గ్రంథ సూత్రాలను అనుసరిస్తారు.
- తదనుగుణంగా ఇక్కడ లభించే రకరకాల (ఇసుక రాయి, బొంత రాయి, నల్లరాయి) రాళ్లకు స్థానిక స్థపతులు 'మంకడ, ముగుని, బగడకండ, రంగదలిమ, బొలమల' అని నామకరణం చేశారు.
- ఆలయ నిర్మాణంలో కీలకమైన కట్టుడు రాయి (ఖోండలైట్) సహా బొంతరాయి, అగ్నిశిల రకాలను ప్రధానంగా ఉపయోగించారు.

చారిత్రక నేపథ్యం

- ఈ దేవాలయ నిర్మాణానికి సామాన్య శకం 1250లో తూర్పు గంగా వంశీయుడైన నరసింహ దేవ-1 శ్రీకారం చుట్టారు.
- దురాక్రమణదారులపై తన విజయానికి గుర్తుగానే కాకుండా సౌభాగ్య, విజయ ప్రదాతగా సూర్య భగవానుడిపై విశ్వాసంతో దీన్ని నిర్మించారు.
- ఈ ఆలయ నిర్మాణంలో వేలాది కళాకారులు, శ్రామికులు పాలుపంచుకున్నారు.
- ప్రాచీన భారత సుప్రతిష్ఠిత నిర్మాణ శైలిని కళ్లకు కట్టే సమష్టి కృషికి ఇదొక నిదర్శనంగా నిలుస్తుంది.
- ఈ ప్రదేశానికి పౌరాణిక ప్రాశస్త్యంతో పాటు దీని సృష్టిని ఒక దైవ ప్రేరణగా స్థల పురాణం పేర్కొంటుంది.

ఎంపికకు కారణం?

- ఈ ప్రదేశం 2వ శతాబ్దం నాటిది. మహానది డెల్టా పరిణామం ప్రకారం పాక్షికంగా ఈ నది పరిధిలోనిది.
- ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రదేశాన్ని ఐతిహాసిక, ఆధ్యాత్మిక అంశాల ప్రాతిపదికన ఎంపిక చేసి ఆలయం నిర్మించారు.
- 17వ శతాబ్దంలో ఐరోపా నావికులు దీన్ని 'న ల్లగోపురం' (బ్లాక్ పగోడా) అని పిలుస్తూ పాలి మేర చిహ్నంగా పరిగణించేవారు.
- నరసింహ దేవ-1 సూర్య భగవానుడి అపర భక్తుడు కాకపోయినా ఈ ఆలయాన్ని ఎందుకు నిర్మించాడనే అంశం రకరకాల ఊహాగానాలకు దారితీసింది.
- సూర్యునిలో నల్లమచ్చ అసాధారణంగా పెద్దదై చర్మ వ్యాధులకు కారణమైందని, దీంతో సూర్యారాధనకు ప్రాచుర్యం పెరిగి ఈ ఆలయం నిర్మితమైందనేది కథనం.
- ఆ కాలంలో సంభవించిన సంపూర్ణ సూర్యగ్రహణం ప్రభావంతో సూర్యునిపై భక్తిప్రపత్తులు ప్రదర్శించడంలో భాగంగా దీన్ని నిర్మించారని మరో కథనం ద్వారా తెలుస్తుంది.
- మరో స్థల పురాణం అన్ని రకాల అనారోగ్యాలను ప్రత్యేకించి కుష్ఠు వ్యాధిని నయం చేయగల సూర్యభగవానుని అద్భుత శక్తిని వివరిస్తుంది.
- కుష్ఠు వ్యాధి పీడితుడైన నరసింహ దేవ-1 సూర్య భగవానుని అనుగ్రహంతో దాన్నుంచి విముక్తుడై ఆ కృతజ్ఞత భావనతో ఈ ఆలయం నిర్మించాడు.
- సూర్యభగవానుని కరుణతో పుత్రుడు కలగడంతో ఈ ఆలయాన్ని నిర్మించాడన్న కథ కూడా ప్రాచుర్యంలో ఉంది.
- ఆ కుమారుడికి భాను అనే పేరు పెట్టడం ఈ కథనానికి బలం చేకూరుస్తున్నట్లు తెలుస్తుంది.
- ఈ పరిశోధనాధ్యయనం ప్రకారం మహానది, ప్రాచీ నదులను ఆ రోజుల్లో పవిత్రమైనవిగానే కాకుండా నిర్మాణ సామగ్రి రవాణాలో చాలా ముఖ్యమైనవిగా భావించేవారు.
- మరోవైపు చంద్రభాగ నదిని చర్మవ్యాధులను రూపుమాపే పవిత్ర శక్తిగా ఆరాధించేవారు.
- ఇన్నిరకాలుగా ప్రసిద్ధి కావడంతో ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు భావిస్తారు.
- ఈ ప్రదేశం సమీపాన అడవులతో కూడిన పర్వత శ్రేణులు కనిపిస్తాయి. ఆలయ సముదాయం నిర్మాణంలో ఉపయోగించిన మూడు రకాల రాళ్లు, అగ్నిశిల వంటి నిర్మాణ సామగ్రికి మూలాలివే.

వాస్తుశిల్ప వివరణ

- కోణార్క్ సూర్య దేవాలయ నిర్మాణ శైలి కళింగ వాస్తుశిల్పం, ద్రావిడ ప్రభావాల వినూత్న సమ్మేళనం.
- 12 జతల చక్రాలతో భారీ రథం ఆకారంలో ఈ ఆలయం రూపుదిద్దుకుంది.
- ఆకాశంలో సూర్యుని పయనం, కాలగమనాన్ని ఇది సూచిస్తుంది. ప్రతి చక్రం మీద సునిశిత నైపుణ్యంతో చెక్కిన శిల్పాలు మానవాళి జీవితంలోని వివిధ అంశాలతో పాటు పురాణేతిహాసాల విశేషాలను, ప్రకృతిని ప్రతిబింబిస్తాయి.
- గర్భగుడిలో దర్శనమిచ్చే నల్లరాతితో చెక్కిన సూర్యుని భారీ విగ్రహం పర్యావరణ ప్రభావంతో క్షీణించింది.
- ఆలయ నిర్మాణ సాంకేతికతలు విశిష్టమైనవి. చారిత్రక కథనాలు, పురావస్తు అధ్యయనాల ప్రకారం సమీపంలోని రాతి గనుల నుంచి భారీ శిలలను మహానది ప్రవాహం ద్వారా వృక్ష కాండాలు, బల్లకట్టు వంటి సాధనాలతో వినూత్న రీతిలో తరలించారు.
- శిలల రవాణాకే కాకుండా వాటిని నిర్దిష్ట నిర్మాణ ప్రదేశానికి చేర్చడానికి ఈ పద్ధతి తోడ్పడింది. కట్టుడు రాయి, బొంత రాయి, అగ్నిశిల వంటి స్థానిక నిర్మాణ సామగ్రి వినియోగాన్ని బట్టి ప్రాంతీయ భూగర్భ విజ్ఞానం, వనరుల నిర్వహణపై నాటి నిపుణులకు గల అవగాహన ప్రస్ఫుటమవుతుంది.

పర్యావరణ అంశాలు

- గంటకు 250 కిలోమీటర్లు అంతకుమించిన వేగంతో గాలి సహా కొన్ని పరిస్థితులు నిర్మాణాలకు నష్టం కలిగిస్తాయి. అవి.. విధ్వంసక గాలులు, వరదలకు కారణమయ్యే కుండపోత వానలు, తుఫానులు, ఎగిసిపడే అలల ఉధృతి.
- చారిత్రక ఆధారాల ప్రకారం 1737లో తుఫాను ఈ ప్రాంతాన్ని అతలాకుతలం చేసింది. దీని దెబ్బతో కోణార్క్ తీరానికి కవచంలా నిలిచిన సరుగుడు, పోక తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.
- ఇసుక దుమారం ముప్పు తగ్గింపు, సముద్రపు ఉప్పు గాలుల కోత నియంత్రణ కోసం 1906లో సముద్రం వైపు పెద్ద ఎత్తున సరుగుడు, పోక తోటల పెంపకం చేపట్టారు.
- కోణార్క్‌లో ప్రాచీన శకపు పురావస్తు ఆధారాల అన్వేషణ నేపథ్యంలో భవిష్యత్ సవాళ్లను నిలకడగా ఎదుర్కొంటూ గతాన్ని గౌరవించే సుస్థిర విధానాలకు ప్రాధాన్యమివ్వాలి.
- సమగ్ర పరిశోధన చట్రాల ద్వారా సాంస్కృతిక వారసత్వం, పర్యావరణ సమగ్రత రెండింటినీ గౌరవించే పరిరక్షణాత్మక, ప్రభావశీల వ్యూహాలను రూపొందించవచ్చు.
- కోణార్క్ సూర్య దేవాలయానికి పర్యావరణాంశాలే కాకుండా నియంత్రణ రహిత మానవ కార్యకలాపాల వల్ల అనేక సవాళ్లు ఎదురవుతున్నా, భవిష్యత్తరాల కోసం దాన్ని కాపాడే దిశగా సాగుతున్న ప్రస్తుత పరిరక్షణ చర్యలు అత్యంత కీలకమైనవే.

'యోజన' సౌజన్యంతో..

గ్రూప్-1 ప్రత్యేకం
జనరల్ ఎస్సే

విద్య, ఉద్యోగ సమాచారం

సైంటిస్టులు...

నేషనల్ ఏరోస్పేస్ ల్యాబొరేటరీస్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 30
- **పోస్టులు:** సైంటిస్ట్ /గ్రేడ్ IV(2)
- **అర్హతలు:** ఎంఈ/ఎంటెక్ లేదా పీహెచ్‌డీ (సైన్స్/ఇంజినీరింగ్)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 3
- **వెబ్‌సైట్:** https://www.nal.res.in

రైట్స్ లిమిటెడ్‌లో...

ప్రభుత్వ సంస్థ రైట్స్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 108
- **పోస్టులు:** టెక్నికల్ అసిస్టెంట్, రెసిడెంట్ ఇంజినీర్, టెక్నీషియన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 11
- **వెబ్‌సైట్:** www.rites.com

బ్యాంక్ ఆఫ్ ఇండియాలో...

బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 180
- **పోస్టులు:** స్కేల్-4 ఆఫీసర్
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్, బీఎస్సీ లేదా ఎమ్మెస్సీ, ఎంఈ/ఎంటెక్, ఎంసీఏ ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2025, జనవరి 1 నాటికి 23 - 45 ఏండ్ల మధ్య ఉండాలి
- **ఎంపిక:** రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 23
- **వెబ్‌సైట్:** https://bankofindia.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్-డి : ఉద్యమచరిత్ర, ఇంటర్ సివిక్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

2025 ఫిడే ప్రపంచ కప్‌ను ఏ దేశం నిర్వహించనుంది?

1. థర్డ్ లాంచ్ ప్యాడ్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ఎన్ని కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు?
   1) రూ.3984.86 కోట్లు
   2) రూ.4000.85 కోట్లు
   3) రూ.7200 కోట్లు
   4) రూ.3000 కోట్లు
2. అంతరిక్ష డాకింగ్ సాధించిన 4వ దేశంగా భారత్ అవతరించింది. ఈ మార్కును సాధించిన మొదటి దేశం ఏది?
   1) అమెరికా 2) రష్యా
   3) చైనా 4) ఇజ్రాయెల్
3. నాలుగు అటవీ ప్రాంతాలను పర్యావరణ సున్నితమైన మండలాలుగా ప్రకటించడానికి ఆమోదం తెలిపిన రాష్ట్రం?
   1) తెలంగాణ 2) కర్ణాటక
   3) ఏపీ 4) తమిళనాడు
4. 'బియాండ్ బౌండరీస్-కో క్రియేటింగ్ ఫ్యూచర్ ఆటోమోటివ్ వాల్యూచైన్' అనే థీమ్‌తో ఏ నగరంలో 2వ భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025ను ప్రధాని మోదీ ప్రారంభించారు?
   1) ఇండోర్ 2) ప్రయాగ్‌రాజ్
   3) న్యూఢిల్లీ 4) చెన్నై
5. 2025, జనవరిలో బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రవేశపెట్టిన నూతన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం పేరు?
   1) బరోడా స్మార్ట్ ఎఫ్‌డీ
   2) బీవోబీ లిక్విడ్ ఫిక్స్‌డ్ డిపాజిట్
   3) బరోడా ఫిక్స్‌డ్ డిపాజిట్
   4) బీవోబీ ప్రీమియం ఫిక్స్‌డ్ డిపాజిట్
6. స్విస్ రీ తాజా నివేదిక ప్రకారం 2025, 2029 మధ్య భారతదేశ బీమా మార్కెట్ ఏటా సగటున ఎంత శాతం వృద్ధి చెందుతుందని అంచనా?
   1) 5.2 శాతం 2) 6.1 శాతం
   3) 7.3 శాతం 4) 8.4 శాతం
7. తూర్పు భారతదేశంలో మొదటి ఖగోళ అబ్జర్వేటరీ ఎక్కడ ప్రారంభించారు?
   1) డార్జిలింగ్ 2) పురులియా
   3) కోల్‌కతా 4) హౌరా
8. 2025, జనవరిలో సింగపూర్ గౌరవ పౌర పురస్కారాన్ని ఎవరికి ప్రదానం చేసింది?
   1) రతన్ టాటా
   2) నారాయణ్ మూర్తి
   3) తరుణ్ దాస్
   4) సుందర్ పిచాయ్
9. భారత సాయుధ దళాల కార్యాచరణ సామర్థ్యాలను పెంపొందించడానికి భారత సైన్యం, భారత వైమానిక దళం నిర్వహించే ప్రధాన సైనిక వ్యాయామం పేరు?
   1) Exercise Shatryujeet
   2) Exercise Vayu Shakti
   3) Exercise Devil strike
   4) Exercise Yudh Abhyas
10. రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన అత్యంత వేగవంతమైన వన్డే సెంచరీని నమోదు చేసింది. స్మృతి మంధాన ఏ జట్టుపై ఈ మైలు రాయిని సాధించింది?
   1) ఇంగ్లండ్ 2) ఆస్ట్రేలియా
   3) ఐర్లాండ్ 4) న్యూజిలాండ్
11. భారత నావికా దళం కోసం భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో రక్షణ మంత్రిత్వ శాఖ రూ.2,960 కోట్ల ఒప్పందాలపై సంతకం చేసింది. బీడీఎల్‌తో ఒప్పందం ప్రకారం ఏ రకమైన క్షిపణి వ్యవస్థను సరఫరా చేస్తున్నారు?
    1) లాంగ్ రేంజ్ బాలిస్టిక్ మిసైల్
    2) యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్
    3) మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్
    4) క్రూయిజ్ మిసైల్
12. విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని ఉన్నత విద్యా శాఖ కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?
    1) రాజేశ్ కుమార్
    2) అలోక్ శర్మ
    3) వినీత్ జోషి
    4) అనిల్ చౌహాన్
13. 2024, జనవరిలో స్టార్టప్ వృద్ధిని ప్రోత్సహించడానికి ఏ ప్రభుత్వ శాఖ ఐటీసీ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది?
    1) మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్
    2) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ
    3) మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ
    4) డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్

1. 'గ్లోబల్ రిస్క్స్ రిపోర్ట్ 2025'ను ఏ సంస్థ విడుదల చేసింది?
   1) ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్
   2) వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
   3) యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్
   4) యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్
2. బహుళజాతి విన్యాసం అయిన LA PEROUSE నాలుగో ఎడిషన్‌లో ఏ భారతీయ నావికాదళ నౌక పాల్గొంది?
   1) ఐఎన్ఎస్ సూరత్
   2) ఐఎన్ఎస్ కోల్‌కతా
   3) ఐఎన్ఎస్ ముంబయి
   4) ఐఎన్ఎస్ విక్రాంత్
3. ఇటీవల ఇండియన్ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవిని ఎవరు చేపట్టారు?
   1) అతుల్ కుమార్ జోయల్
   2) దినేశ్ కుమార్ ఖారా
   3) వినోద్ కుమార్
   4) సందీప్ బక్షి
4. పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) దినేశ్ కుమార్ ఖారా
   2) అశోక్ చంద్ర
   3) అతుల్ కుమార్ గౌడ
   4) వినోద్ కుమార్ శుక్లా
5. 2024-25 ఆర్థిక సంవత్సరానికి FICCI భారత జీడీపీ వృద్ధి అంచనా ఏమిటి?
   1) 7.0 శాతం 2) 6.4 శాతం
   3) 8.2 శాతం 4) 6.0 శాతం
6. ప్రభుత్వ యాజమాన్యంలోని పీఎఫ్‌సీ జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్‌తో 120 బిలియన్ జపనీస్ యెన్ (సుమారు రూ.6,600 కోట్లు) రుణ సౌకర్యం కోసం ఒప్పందం కుదుర్చుకుంది. పీఎఫ్‌సీకి రుణం ఏ రూపంలో కింద అందించబడింది?
   1) Global Economic Growth Initiative
   2) Global action for Reconciling Economic growth and Environmental Preservation
   3) Economic and environmental preservation program
   4) Sustainable Growth and Development
7. 2025, జనవరిలో వ్యూహాత్మక బ్యాంక్ అష్యూరెన్స్ సహకారం కోసం సారస్వత్ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌తో ఇటీవల ఏ బీమా కంపెనీ భాగస్వామ్యం కుదుర్చుకుంది?
   1) హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్
   2) ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్
   3) పీఎన్‌బీ లైఫ్
   4) ఐసీఐసీఐ ప్రుడెన్షియల్
8. 5జీ, రాబోయే 6జీ సేవలను అమలు చేయడానికి అనేక ప్రభుత్వ శాఖల నుంచి స్పెక్ట్రమ్‌ను తిరిగి పొందేందుకు మంత్రివర్గం అధికారం ఇచ్చింది?
   1) 387 MHz 2) 487 MHz
   3) 587 MHz 4) 687 MHz
9. ఫిన్‌టెక్ లెండింగ్ స్టార్టప్ ఆక్సిమోను కొనుగోలు చేయడానికి ఏ ఈ-కామర్స్ దిగ్గజం ఒప్పందంపై సంతకం చేసింది?
   1) ఫ్లిప్‌కార్ట్ 2) అమెజాన్
   3) వాల్‌మార్ట్ 4) అలీబాబా
10. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ పునరుద్ధరణ కోసం ఎన్ని కోట్ల ప్రణాళికలను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది?
    1) రూ.14,440 కోట్లు
    2) రూ.10,440 కోట్లు
    3) రూ.12,440 కోట్లు
    4) రూ.11,440 కోట్లు
11. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1) జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్
    2) విక్రమ్ చౌదరి
    3) హరి కుమార్
    4) సంతోష్ రెడ్డి
12. ఆసియాలో రెండో అతిపెద్ద ఇస్కాన్ ఆలయం ఎక్కడ ప్రారంభించారు?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) ఉత్తరప్రదేశ్ 4) ఒడిశా
13. హల్దా పండగను ఏ రాష్ట్రంలో నిర్వహిస్తారు?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) ఉత్తరప్రదేశ్ 4) హిమాచల్ ప్రదేశ్
14. క్యూఎస్ వరల్డ్ ఫ్యూచర్ స్కిల్స్ ఇండెక్స్ 2025లో భారత్ ర్యాంక్ ఎంత?
    1) 1 2) 2 3) 3 4) 4
15. దేశంలో మొదటి ప్రైవేట్ సెమీకండక్టర్ తయారీ సౌకర్యం ఉన్న రాష్ట్రం ఏది?
    1) తెలంగాణ 2) ఏపీ
    3) తమిళనాడు 4) ఉత్తరప్రదేశ్

పోటీ పరీక్షల ప్రత్యేకం

కరెంట్ అఫైర్స్

16. గ్రీన్ రూమ్స్ ఏ దేశంతో సంబంధం కలిగి ఉన్నాయి?
    1) రష్యా 2) ఇజ్రాయెల్
    3) ఉక్రెయిన్ 4) ఇరాన్
17. ఆల్టెయిర్‌తో కలిసి ఈ మొబిలిటీ సిమ్యులేషన్ ల్యాబ్‌ను ఏ ఐఐటీ స్థాపించింది?
    1) ఐఐటీ బాంబే 2) ఐఐటీ మద్రాస్
    3) ఐఐటీ కాన్పూర్
    4) ఐఐటీ రూర్కి
18. వార్షిక విద్యాస్థితి నివేదికను ఏ సంస్థ విడుదల చేస్తుంది?
    1) ఎన్‌జీవో ప్రథమ్ ఫౌండేషన్
    2) యునిసెఫ్
    3) వరల్డ్ ఎకనామిక్ ఫోరం
    4) వరల్డ్ బ్యాంక్

సమాధానాలు

1. 2	2. 3	3. 3	4. 2
5. 2	6. 2	7. 3	8. 4
9. 2	10. 4	11. 1	12. 2
13. 2	14. 2	15. 2	16. 3
17. 2	18. 1		

1. ప్రపంచ ఆర్థిక వేదిక 2025 వార్షిక సమావేశం ఏ దేశంలో జరిగింది?
   1) స్విట్జర్లాండ్ 2) పోలాండ్
   3) ఇంగ్లండ్ 4) ఇండియా
2. ఏ ఎడిషన్ కోసం స్వచ్ఛ సర్వేక్షణ్ టూల్ కిట్‌ను కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రారంభించారు?
   1) 10 2) 11 3) 9 4) 8
3. ఇంటర్నెట్ గవర్నెన్స్ ఇంటర్నషిప్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ స్కీమ్‌ను ఏ సంస్థ ప్రకటించింది?
   1) Inregistry
   2) National Internet Exchange of India
   3) London Internet Exchange
   4) Toronto Internet Exchange
4. సైబర్ నేరాల దర్యాప్తు పై భారత్, ఏ దేశం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది?
   1) స్విట్జర్లాండ్ 2) పోలాండ్
   3) ఇంగ్లండ్ 4) యూఎస్ఏ
5. 3వ జాతీయ మైనింగ్ మంత్రుల సమావేశం ఎక్కడ జరిగింది?
   1) భువనేశ్వర్ 2) కోణార్క్
   3) బస్తర్ 4) పూరి
6. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో ఎన్నో అతిపెద్ద కాఫీ ఉత్పత్తిదారు?
   1) 5 2) 8 3) 7 4) 10
7. విజయ్ హజారే ట్రోఫీని ఐదోసారి గెలుచుకున్న రాష్ట్రం ఏది?
   1) ఒడిశా 2) తమిళనాడు
   3) కర్ణాటక 4) కేరళ
8. భారత మహిళలు ఫైనల్‌లో ఏ దేశంపై విజయం సాధించి తొలి ఖోఖో ప్రపంచ కప్‌ను కైవసం చేసుకున్నారు?
   1) నేపాల్ 2) భూటాన్
   3) శ్రీలంక 4) ఆస్ట్రేలియా
9. 2025 ఫిడే ప్రపంచ కప్‌ను ఏ దేశం నిర్వహించనుంది?
   1) యూఏఈ 2) ఫ్రాన్స్
   3) చైనా 4) ఇండియా
10. యునిఫాం సివిల్ కోడ్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది?
    1) గోవా
    2) హిమాచల్ ప్రదేశ్
    3) ఉత్తరాఖండ్ 4) పశ్చిమబెంగాల్
11. 'ది వరల్డ్ ఆఫ్టర్ గాజా' పుస్తకాన్ని ఎవరు రాశారు?
    1) అరుంధతీ రాయ్
    2) పంకజ్ మిశ్రా
    3) ప్రదీప్ గౌడ
    4) రస్కిన్ బాండ్
12. హైదరాబాద్‌లోని మూసీనది చారిత్రక భవనాలను 2025 ప్రపంచ స్మారక చిహ్నాల పరిశీలన జాబితాలో ఏ సంస్థ చేర్చింది?
    1) Organization